క్లుప్తంగా

‘చిలకమర్తి’కి కళాకారుల నివాళి



లక్ష్మీనర్సింహం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కళాకారులు

మధిర: ప్రఖ్యాత పద్య నాటక, నవలా రచయిత చిలకమర్తి లక్ష్మీనర్సింహం జయంతి సందర్భంగా మధిర సాంస్కృతిక కళా కేంద్రంలో శుక్రవారం కళాకారులు ఆయన చిత్రపటంవద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 19వ శతాబ్దంలో చిలకమర్తి రచించిన గయోపాఖ్యానం నాటకం లక్ష ప్రతులు అమ్ముడవడం ఆయన రచనాశైలి గొప్పతనానికి నిదర్శమని తెలిపారు. వైద్యులు నిభానుపూడి సుబ్బారావు, కళాకారులు చిలువేరు శాంతయ్య, ఉయ్యూరు నాగేశ్వరరావు, ఇనపనూరి వసంత్, నరాల సాంబశివారెడ్డి, కిషోర్ రెడ్డి, రాజేశ్వరరావు, కోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కోటమైసమ్మ ఆలయానికి 50 కుర్చీలు

తల్లాడ: మండల కేంద్రంలోని కోటమైసమ్మ దేవాలయానికి శుక్రవారం కుర్నవల్లికి చెందిన వనమా లీలావతి జ్ఞాపకార్థం వనమా వెంకటకృష్ణ కుటుంబీకులు రూ.15వేల విలువైన 50 కుర్చీలు అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ లగడపాటి నెహ్రూ, ప్రధాన అర్చకులు కంచెల సతీష్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి బైబిల్‌మిషన్ కార్మెల్ షారోను సాగను మహిమాలయం వార్షికోత్సవం సందర్భంగా రాకడ ఏసురత్నం మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యాన పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. సత్తుపల్లి బస్టాండ్‌లో యాచకులు, వృద్ధులకు చర్చి నిర్వాహకులు బేతంపూడి వరప్రసాద్ రగ్గులు, దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రోజా, మేరీరత్నం, భాగ్యరాజు, సుజాత, అజయ్, దేవమణి, కేతరిన్, రినిష్కా, దాస్ పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల్లో నిత్యహోమం



హోమం నిర్వహిస్తున్న అర్చకులు

తల్లాడ: తల్లాడలోని హనుమత్ పద్మావతి సమేత వేంకటేశ్వర ఆలయం బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా శుక్రవారం ప్రధాన అర్చకులు దివి సీతారామాచార్యుల ఆధ్వర్యాన నిత్య హోమం నిర్వహించారు. అలాగే, సుప్రభాత సేవ, చిన్న స్వామికి పల్లకీ ఉత్సవం నిర్వహించగా పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఎస్సై ఆధ్వర్యాన రోడ్డుకు మరమ్మతులు



మరమ్మతు చేయిస్తున్న ఎస్సై

చింతకాని: మండల కేంద్రంలోని సీసీ రోడ్డు దెబ్బతిని ఇనుప చువ్వలు తేలడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన ఎస్సై వీరేందర్ శుక్రవారం కంకర, సిమెంట్, ఇసుక మిశ్రమం తెప్పించి మరమ్మతు చేయించారు. ఈ సందర్భంగా స్థానికులు ఎస్సైకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎదురు చూపులు.. | ఇంకెన్నాళ్లు?

- రెండేళ్లు దాటినా పూర్తికాని రూ.2 లక్షల రుణమాఫీ
- కొందరికి అందినా.. మిగతా వారికి నిరాశ
- ప్రభుత్వ హామీ అమలు చేయాలని విన్నపం



వల్లభిలో వరి పొలంలో మందు పిచికారీ చేస్తున్న రైతు

ముదిగొండ: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు కావొస్తోంది. కానీ ఎన్నికల వేళ రైతులకు ప్రకటించిన రూ.2 లక్షల రుణ మాఫీ సంపూర్ణంగా అమలుకాక అర్హులు ఎదురు చూస్తున్నారు. ఈ ఏడాది అధిక వర్షాలతో రైతులు మరింత అప్పుల ఊబిలో కూరుకుపోగా ఇప్పటికిప్పుడు రుణమాఫీ చేసినా ఆ నగదు బ్యాంకులో అప్పులకే సరిపోయే అవకాశముంది. మధిర నియోజకవర్గంలో వేలాది మంది రైతులు రూ.2 లక్షల మేర రుణం తీసుకోగా.. బ్యాంకుల్లో రెన్యూవల్ చేసి, మిగిలిన బకాయి జమ చేసినా చాలా మందికి ఫలితం దొరకలేదు. నియోజకవర్గంలో ప్రధానంగా వరి, మొక్కజొన్న, పత్తి, మిర్చి పంటలు సాగవుతున్నాయి.

ఆశించి.. భంగపడి

గత ప్రభుత్వ హయాంలో పదేళ్లలో రుణమాఫీ అమలు చేయలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.2 లక్షల రుణమాఫీపై హామీ ఇవ్వగా.. రైతులు సంతోషించారు. కానీ ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు దాటుతున్నా చాలా మందికి మాఫీ కాకపోవడంతో పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మరో వైపు కౌలు రైతుల రక్షణ చట్టం–10 ప్రకారం కౌలు రైతులు బ్యాంకుల నుంచి రుణం పొందే హక్కు కలిగి ఉన్నారు. కాగా 2016–17 నుంచి రాష్ట్రంలో కౌలు రైతులకు కార్డులను నిలిపివేశారు. ఈ మేరకు వ్యవసాయం చేస్తున్న వారు రుణాల పొందలేని పరిస్థితి నెలకొంది. అలాగే, కౌలు రైతులకు ప్రభుత్వం నుంచీ సహకారం లేక ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోంది. రైతులకు రుణమాఫీ జరకగ, యూరియా సరిపడా లభించక... వరుస వర్షాలతో నష్టపోతున్నందున ప్రభుత్వం స్పందించాలని కోరుతున్నారు.

15 వేల మందికి పైగానే..

మధిర నియోజకవర్గంలో వేలాది మంది రైతులు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని పంటల సాగుకు ఉపయోగిస్తున్నారు. ఈ క్రమాన రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా మొదటి విడతల 15,760 మందికి రుణమాఫీ అయింది. రెండో దశలో 8,901 మందికి, మూడో విడతలో 6,153 మందికి లబ్ధి జరిగింది. ఇంకా 15,675 మంది రైతులు ఉండగా వీరికి రుణమాఫీ అవుతుందా, లేదా అన్న సందిగ్ధత నెలకొంది.

రుణమాఫీ రాలేదు..



నాకు రూ.2 లక్షల పైగా ఉండగా మాఫీ కాదని చెప్పడంతో అదనంగా ఉన్న రూ.1.30లక్షలు చెల్లించాను. కానీ రుణమాఫీ మాత్రం కాలేదు. ప్రభుత్వం హామీ ప్రకారం మాఫీ చేసి ఆదుకోవాలి.

– పాతకోటి శ్రీను, రైతు, కమలాపురం

హామీ నిలబెట్టుకోవాలి



ప్రభుత్వం అందరు రైతుల రుణాలు మాఫీ చేయాలి. ఇంత వరకు చాలామందికి లబ్ధి జరగక ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వేళ ఇచ్చిన హామీని ఇకనైనా నిలబెట్టుకోవాలి.

– పొట్ల వెంకటప్రసాద్‌రావు, వల్లభి

నిరాశ పడకుండా ప్రయత్నించండి..

సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి



సత్తుపల్లి టౌన్ : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాగమయి



వైరా : మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

సత్తుపల్లిటౌన్: విద్యార్థులు లక్ష్యసాధనలో భాగంగా ఆశించిన ఫలితం రాకున్నా ఏ మాత్రం నిరాశ పడకుండా ప్రయత్నించాలని.. తద్వారా విజయం సొంతమవుతుందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. సత్తుపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం జరిగిన పేరెంట్ – టీచర్స్ సమావేశంలో ఆమె మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదివి తల్లిదండ్రులు, గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు. అనంతరం మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే, విద్యార్థినులతో కలిసి పూలతో బతుకమ్మ పేర్చారు. ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్‌బాబు, కాంగ్రెస్ డాక్టర్ మట్టా దయానంద్‌తో పాటు లలితమ్మ, ప్రమీల, కల్పన, సత్యనారాయణ, కృష్ణవేణి, రామారావు, శ్వేత, సమ్మక్క, శివమణి, సీత, సౌజన్య, రాణి పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల అభివృద్ధికి కృషి

వైరా/కారేపల్లి: వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తెలిపారు. వైరా, కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రిన్సిపాళ్లు ఎల్.నవీనజ్యోతి, ఎస్.విజయకుమారి అధ్యక్షతన పేరెంట్ – టీచర్ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. విద్య ద్వారానే కుటుంబం, ఆపై సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుపై దృష్టి సారించాలని సూచించారు. వైరా కాలేజీలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి అవసరమైన రూ.3 కోట్లు రెండు నెలల్లో మంజూరు చేయిస్తానని చెప్పారు. తహసీల్దార్ కే.వీ.శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ యు.గురులింగం, ఎస్‌ఐ పి.రామారావు, అమ్మ ఆదర్శ కళాశాల చైర్మన్ బి.సునీత, అధ్యాపకులు సుధారాణి, దుర్గాప్రసాద్, వనిత, యాకయ్య, పాషా, మార్క్‌ఫెడ్ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, నాయకులు నర్సిరెడ్డి, సీతారాములు, రాజశేఖర్, రత్నం, పగడాల మంజుల పాల్గొన్నారు. -- ముదిగొండ: ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపాల్ గురువయ్య అధ్యక్షతన తల్లిదండ్రులు, అధ్యాపకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్‌మీడియట్ బోర్డు పరిశీలకుడు హేమచంద్ర మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరయ్యేలా చూడడంతో వారి చదువుపై తల్లిదండ్రులు దృష్టి సారించాలని సూచించారు. అమ్మ ఆదర్శ కలాశాల చైర్‌పర్సన్ రమాదేవి, అధ్యాపకులు పాల్గొన్నారు.

కుల, మతోన్మాద దాడులకు వ్యతిరేకంగా పోరాటం



ప్రదర్శనలో పాల్గొన్న మాస్‌లైన్ నాయకులు

సత్తుపల్లి: దేశంలో నానాటికీ పెరుగుతున్న కుల, మతోన్మాద దాడులకు వ్యతిరేకంగా అందరూ పోరాడాలని, మూఢ విశ్వాసాలను అరికట్టాలని మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. సత్తుపల్లి నీలం రామచంద్రయ్య భవనంలో శుక్రవారం జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. సామాజిక ప్రజాస్వామ్యానికి కుల వ్యవస్థ ఆటంకంగా మారిందని తెలిపారు. దీన్ని అరికట్టడంలో పాలకులు విఫలమైనందున ప్రజలు ఉద్యమించాలని సూచించారు. అనంతరం సత్తుపల్లిలో ప్రదర్శన నిర్వహించారు. సదస్సులో డివిజన్ కార్యదర్శి ఎ.వెంకన్న, నాయకులు గంటా శ్రీనివాసరావు, వెంకటేష్, నాగిరెడ్డి, రాఘవులు, శరత్, భాస్కర్, నాగప్రసాద్ పాల్గొన్నారు.

పెన్షన్లు పెంచి ఆదుకోండి..

సత్తుపల్లిరూరల్: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ డెవలప్‌మెంట్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు శ్రీరామ వెంకటేశ్వరరావు కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఇంతకాలమైనా వృద్ధులు, దివ్యాంగులతో పాటు ఇతరుల పింఛన్లు పెంచకపోవడం సరికాదన్నారు. ఇకనైనా పింఛన్లు పెంచడంతో పాటు అర్హులందరికీ మంజూరు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం

సత్తుపల్లిటౌన్: దసరా పండుగ సందర్భంగా స్వగ్రామాలకు వచ్చివెళ్లే వారు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించడం ద్వారా సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవచ్చని సత్తుపల్లి ఆర్టీసీ డీఎం ఊటుకూరి సునీతఅన్నారు. డీలక్స్,సూపర్‌లగ్జరీ, లహరి, ఏసీబస్సుల్లో ప్రయాణించిన వారికి లక్కీడిప్ ద్వారా బహుమతులు పొందే అవకాశముందని తెలిపారు. ఈనెల 27వ తేదీ నుంచి అక్టోబర్ 6వ తేదీ వరకు ప్రయాణించిన వారు టికెట్ వెనకాల వివరాలు రాసి బాక్స్‌ల్లో వేయాలని సూచించారు.

సీజనల్ వ్యాధుల ప్రబలకుండా అప్రమత్తత

చింతకాని:సీజనల్ వ్యాదుల వ్యాప్తి నేపథ్యాన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి అల్తాఫ్ సూచించారు. మండలంలోని బొప్పారంలో ప్రాథమికఆరోగ్య కేంద్రం వైద్యసిబ్బంది శుక్రవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలని, ఇంటి ఆవరణలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. అనంతరం వైద్య, గ్రామపంచాయతీ సిబ్బంది ఇంటింటి సర్వే చేపట్టి నీటి నిల్వలు తొలగించారు. ఉద్యోగులు నాగేశ్వరరావు, రేచల్‌రాణి, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

దాడి ఘటనలో దంపతులపై కేసు

చింతకాని: మండల పరిధిలోని చిన్నమండవకు చెందిన కాశిమాల ప్రకాశం – రజినిపై పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. గ్రామానికి చెందిన కాశిమాల రాములు రెండో కుమారుడైన ప్రకాశం తండ్రి పేరిట ఉన్న వ్యవసాయ భూమిని తనపైకి మార్చాలని గొడవ పడ్డాడు. ఈక్రమాన ప్రకాశం దంపతులు రాములుపై దాడి చేయగా ఆయన ఫిర్యాదుతో కేసు నమోదు చేశామని ఎస్సై వీరేందర్ తెలిపారు.

పోషకాహారం అందించాలి



కల్లూరు రూరల్ : చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న టీచర్లు

చింతకాని/కల్లూరు రూరల్/ఏన్కూరు: అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పోషకాహారాన్ని అందించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి సూచించారు. మండలంలోని రాఘవాపురం అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన పోషణ మాసోత్సవ సమావేశంలో ఆమె పోషకాహారం ఆవశ్యకత, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, జీవనశైలిపై అవగాహన కల్పించారు. అనంతరం పిల్లల తల్లిదండ్రులతో ప్రతిజ్ఞ చేయించారు. అంగన్‌వాడీ టీచర్ కనకమ్మ తదితరులు పాల్గొన్నారు. అలాగే, కల్లూరు మండలం వెన్నవల్లిలో నిర్వహించిన పోషకాహార మాసోత్సవంలో చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ సుజాత మాట్లాడగా అంగన్‌వాడీ టీచర్లు ఝాన్సీ, కమలజ్యోతి, పుష్ప, ఆయాలు పాల్గొన్నారు. అంతేకాక ఏన్కూరు మండలం తిమ్మారావుపేటలో పోషణమాసం సందర్భంగా గర్భిణులకు సామూహిక సీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎం బక్కమ్మతో పాటు టీచర్లు బి.సుజాత, వి.శోభనకుమారి, జి.హైమావతి పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

చింతకాని: మండలంలోని నేరడ, నాగిలిగొండ గ్రామాల్లో పలువురికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను శుక్రవారం కాంగ్రెస్, సీపీఐ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయా గ్రామాలకు చెందిన వంకాయలపాటి మాధవరావు, షేక్ నజీమా, కోసూరి నిర్మల, ఎర్రిబోయిన సావిత్రి వైద్య ఖర్చుల నిమిత్తం డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క సిఫారసుతో రూ.1.06 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయని తెలిపారు. సీపీఐ, కాంగ్రెస్ నాయకులు దూసరి గోపాలరావు, పగడాల రాధాకృష్ణమూర్తి, చాట్ల రాజశేఖర్, పందిమురళి, జమ్ముల కృష్ణారెడ్డి, మద్దిని లక్ష్మయ్య, ఏపూరి సత్యం, గడ్డం రామారావు పాల్గొన్నారు.

ఎర్రజెండాతోనే ప్రజాసమస్యల పరిష్కారం

సత్తుపల్లి: ఎర్రజెండా నీడన జరిగే పోరాటాల ద్వారానే ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. సత్తుపల్లి మండలం కాకర్లపల్లిలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామంలో పేదలు ఇళ్ల స్థలాల కోసం పోరాడుతున్నందున ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో విఫలమవడమే కాక యూరియా పంపిణీలోనూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. నాయకులు మాచర్ల భారతి, శీలం సత్యనారాయణరెడ్డి, జాజిరి శ్రీనివాస్, జాజిరి జ్యోతి, కొలికపోగు సర్వేశ్వరరావు, కరుణ, బుచ్చయ్య, కుమారస్వామి, వేలాద్రి, సనందరావు పాల్గొన్నారు.

కొనసాగిన బతుకమ్మ వేడుకలు



కొణిజర్ల : పల్లిపాడులో బతుకమ్మలతో మహిళలు



ఏన్కూరు : బతుకమ్మ వేడుకల్లో ఆస్పత్రి ఉద్యోగులు

కొణిజర్ల/ఏన్కూరు: బతుకమ్మ వేడుకలు కొనసాగుతున్నాయి. ఈమేరకు ఆరో రోజైన శుక్రవారం కొణిజర్ల మండలంలోని పలు గ్రామాల్లో మహిళలు బతుకమ్మ జరుపుకున్నారు. రకరకాల పూలతో బతుకమ్మలు పేర్చి వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఆడిపాడారు. అలాగే, ఏన్కూరు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో నర్సులు, ఆశావర్కర్లు బతుకమ్మలు పేర్చి పాటలు పాడుతూ నృత్యం చేసారు. ప్రభుత్వ వైద్యాధికారి బి.రాములు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

వాలీబాల్ విజేత పట్వారిగూడెం జట్టు



విజేతగా నిలిచిన పట్వారిగూడెం జట్టు

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి మండలం బుగ్గపాడులో శ్రీకనకదుర్గాదేవి ఆలయం వార్షికోత్సవం సందర్భంగా మూడు మండలాల స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో దమ్మపేట మండలం పట్వారిగూడెం, సత్తుపల్లి మండలం రుద్రాక్షపల్లి, దమ్మపేట మండలం తొట్టిపంపుకు చెందిన జట్లు వరుసగా మూడు స్థానాల్లో నిలిచాయి. ఆలయ కమిటీ నిర్వాహకులు యార్లగడ్డ దయానంద్ తదితరులు పాల్గొనగా విజేతలకు దసరా పండుగ సందర్భంగా నగదు బహుమతులు అందచేస్తామని తెలిపారు.

‘ఉల్లాస్’ కార్యక్రమానికి పుస్తకాలు

కల్లూరు: అందరికీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా బోధనకు గాను వయోజనులు, వీఓఏలు, వీఓలకు శుక్రవారం పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏపీఎం అశోకరాణి మాట్లాడుతూ సర్వే ప్రకారం 2,765 మంది నిరక్ష్యరాస్యులు ఉండగా 275 మంది వలంటీర్లతో బోధనకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. అక్షరాస్యతలో కల్లూరు మండలాన్ని జిల్లాలో ముందు నిలిపేలా కృషి చేస్తున్నామని వెల్లడించారు.

కుల నిర్మూలనకు పాటుపడదాం

తల్లాడ: సమాజంలో అంతరాలు తొలగిపోయేలా కుల నిర్మూలన కోసం అందరూ పోరాడాలని టీయూసీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు షేక్ లాల్‌మియా సూచించారు. సత్యశోధక్ సమాజ్ ఏర్పడి 152ఏళ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం తల్లాడలో టీయూసీఐ ఆధ్వర్యాన సదస్సు నిర్వహించారు. తొలుత జ్యోతి రావుపూలే చిత్రపటం వద్ద నివాళులర్పించాక లాల్‌మియా మాట్లాడారు. దేశంలో సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని కొనియాడారు. నాయకులు రాఘవరామకృష్ణ, వెంకటకృష్ణ, నరసరావు, శేషగిరి, శివకృష్ణ, శేషయ్య, అప్పయ్య, కృష్ణ పాల్గొన్నారు.

జమలాపురంలో వైద్యశిబిరం

ఎర్రుపాలెం: మండలంలోని జమలాపురంలో శుక్రవారం బనిగండ్లపాడు పీహెచ్‌సీ ఆధ్వర్యాన వైద్య శిబిరం నిర్వహించారు. సీజనల్ వ్యాధులతో బాధపడుతున్న 69మందికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశామని వైద్యాధికారి జె.ప్రశాంత్ తెలిపారు. అలాగే, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఉద్యోగులు వేణుగోపాల్, కుమారి, సాయిరెడ్డి, అరుణ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రాక్టర్‌కు డీజిల్, ఫాగింగ్ యంత్రాలకు మరమ్మతులు

వైరారూరల్: మండలంలోని తాటిపూడిలో పారిశుద్ధ్య పనుల నిర్వహణకు గాను పంచాయతీ ట్రాక్టర్‌కు కాంగ్రెస్ నాయకుడు జవ్వాజి నాగరాజు సొంతంగా డీజిల్ పోయించాడు. వారంలో రెండు రోజులకోసారి ప్రతీ వార్డుకు చెత్త సేకరణ కోసం ట్రాక్టర్ వెళ్లేలా డీజిల్ పోయించడంతో పాటు ఫాగింగ్ యంత్రాలకు మరమ్మతులు చేయించాడు. ఈకార్యక్రమంలో తాతా నిర్మల, దుగ్గిరాల శ్రీను, జవ్వాజి వెంకటేశ్వరరావు, పిడిమాల వినోద్, జవ్వాజి అంజనేయరావు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

ఎర్రుపాలెం: మండలంలోని రాజుపాలెం చెక్ పోస్టు మీదుగా అనుమతి లేకుండా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను శుక్రవారం సీజ్ చేశారు. ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం చంద్రగూడెం నుంచి తెనాలి జగదీష్ ఇసుక రవాణా రవాణా చేస్తుండగా సీజ్ చేసి కేసు నమోదు చేశామని ఎస్‌ఐ రమేష్ తెలిపారు.

పోరాట ధీశాలి.. చాకలి ఐలమ్మ

చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో ఐలమ్మ విగ్రహాలు, ఆమె చిత్రపటాల వద్ద రజక సంఘం, బీసీ సంఘాలతో పాటు వివిధ పార్టీల నాయకులు నివాళులర్పించారు. అలాగే, ఆమె పోరాట పటిమను స్మరించుకున్నారు. అంతేకాకుండా ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా ఐలమ్మ చిత్రపటాల వద్ద అధికారులు, ఉద్యోగులు నివాళులు అర్పించి ఆమె సేవలను కొనియాడారు. – సాక్షి నెట్‌వర్క్



కల్లూరు : ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సబ్ కలెక్టర్ అజయ్‌యాదవ్, ఉద్యోగులు



కారేపల్లి : ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళి అర్పించిన ఎమ్మెల్యే రాందాస్, నాయకులు



సత్తుపల్లిటౌన్: రాజీవ్‌నగర్‌లో చాకలి ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళి



పెనుబల్లి : పెనుబల్లిలో నివాళులర్పిస్తున్న దృశ్యం



వైరారూరల్ : గొల్లపూడిలో నాయకులు



సత్తుపల్లిరూరల్: బెటాలియన్‌లో నివాళి అర్పిస్తున్న కమాండెంట్ పెద్దబాబు



ముదిగొండ : తహసీల్‌లో ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రెవెన్యూ ఉద్యోగులు

RAGA COLLEGE OF EDUCATION

(Approved by NCTE, Affiliated to Kakatiya University)

GOWRIGUDEM (V), SATHUPALLY (MDL.), Khammam (Dt.)

SPOT ADMISSION ON 30-09-2025

I. Details of Vacancies in the College: 06

II. Details of Drop out / Cancellations made by the College: 17

The following Candidate's admission will be cancelled if not reported by 29-09-2025

S.No.	H.T.No.	Rank	Name	Category	Methodology
1.	2524705114	5182	Jonnalagadda Maneesha	SC Group-2	Biological Sciences
2.	2514702028	16421	Gadagot Durga Bhavani	SC Group-2	Biological Sciences
3.	2524602107	18404	Sonde Sandhya	SC Group-2	Biological Sciences
4.	2524706040	21634	Mallampu Swaroopa	BC-A	Biological Sciences
5.	2524707004	11762	Pillam Sriram	SC Group-3	Mathematics
6.	2524801025	16336	Orugenti Venkata Krishna	BC-C	Mathematics
7.	2524704175	19701	Siddaboina Rasmani	ST	Mathematics
8.	2514705068	21127	Lakavath Bhavya	ST	Physical Science
9.	2524707159	23094	Chitoti Vegnana	SC Group-2	Physical Science
10	2514802006	29456	Banne Navya	BC-B	Physical Science
11.	2514705128	19356	Guguloth Srikanth	ST	Social Studies
12	2524802073	20812	Thelli Naga Jyothi	ST	Social Studies
13	2514707109	21797	Vankudoth Prasanna	ST	Social Studies
14	2525504255	22256	Munnangi Anusha	SC Group-2	Social Studies
15	2514707227	23209	Bijja Mamatha	ST	Social Studies
16	2524707063	24552	Jakki Bhavani	SC Group-3	Social Studies
17	2514704062	26431	Pothumarthy Pujitha	BC-D	Social Studies

The interested Candidates who have passed Degree and qualified in TS Ed.CET-2025 can attend the Spot Admissions on 30-09-2025 with all Original Certificates Two sets of Xerox copies and fee as for Norms.

Cell : 9618648863, 9701201511

D. SUBHASHINI
Secretary & Correspondent

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

జి. శ్రీనివాస్, ACM - 70754 60585 రమేష్, ACO-9059115968
ఖమ్మం ఎస్. ఉపేందర్ - 99591 24151 మధిర ఎస్.కె. సైదులు - 90524 34278
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990 సత్తుపల్లి జి. బాబు - 79979 58225
వైరా ఐ. రాందాస్ - 98898 81843 టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

రవికుమార్ - 99499 27792
ఎన్. జయరాజు - 96528 68642